
ఖానాపూర్ : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్


దస్తురాబాద్ : ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీటీసీ శారదాశ్రీనివాస్ దంపతులు


ఉట్నూర్ : ఓటర్లకు నమస్కారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్

# 77.46% పోలింగ్


కడెం : ఓటు వేసేందుకు బారులు తీరిన జనం

- ఉదయం నుంచే ప్రజల బారులు
- దివ్యాంగులకు వీల్ చైర్ల సౌకర్యం
- భారీగా పోలీసు బందోబస్తు

ఉట్నూర్, నవంబర్ 30 : ఖానాపూర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతం గా జరిగాయి. 77.46 శాతం పోలింగ్ నమో దైంది. ఈవీఎంల్లోని సాంకేతిక సమస్యల దృష్ట్యా పలు కేంద్రాల్లో పోలింగ్ ఆల స్యంగా ప్రారంభమైంది. నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీటి వసతులను ఏర్పాటు చేశారు. అక్కడక్కడ మొరాయించిన ఈవీఎంలను అధికారులు సరి చేశారు. వంకతుమ్మ, నర్సాపూర్-బీ గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల గిరిజనులు ఓట్ల కోసం వాగులు దాటుతూ కాలి నడకన, ట్రాక్టర్ల ద్వారా సమీప పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాలింతలు చంటి పిల్లలతో, వృద్ధులు యువకుల సాయంతో కేంద్రాలకు వచ్చి ఓటు వేశారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు.

**ఉట్నూర్ మండలంలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 30 : మండ లంలో బిర్సాయిపేట్, దంతన్‌పెల్లి, గోండ్‌గూడ, లింగోజితండా, శ్యాంపూర్, పులిమడుగు, సాలేవాడ, హస్నాపూర్, చాందూరి, నర్సాపూర్ తదితర గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 నుంచే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకున్నారు. డీఎస్పీ నాగేందర్ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎలక్షన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది.

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్, నవంబర్ 30 : ఖానాపూర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. వయోవృద్ధులతో పాటు యువకులు ఉత్సహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఖానాపూర్‌తో పాటు మండలంలో మొత్తం 50 పోలింగ్ స్టేషన్లు ఉండగా ఓటర్లు 36,413 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 18820, పురుషులు 17,593 మంది ఉన్నారు. ఖానాపూర్‌లో ఉదయం 7 గంటల నుంచే ఓటింగ్ ప్రారంభమైంది. దివ్యాంగుల సౌకర్యం కోసం వీల్‌చైర్లు పోలింగ్‌స్టేషన్ల వద్ద ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు.


ఖానాపూర్ : పోలింగ్ కేంద్రాల్లో క్యూ కట్టిన ప్రజలు

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 30 : ఖానాపూర్ మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయిచంగా, మరికొన్ని చోట్లలో సజావుగా పోలింగ్ కొనసాగింది. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**కడెంలో..**

కడెం, నవంబర్ 30 : మండలంలో మొత్తం 28276 ఓట్లకు గానూ 22537 ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ ఓటింగ్ 79.70 శాతం నమోదైనట్లు వారు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీలకు గానూ 36 పోలింగ్ బూత్‌లున్నాయి. అల్లంపల్లి 79.88, గంగాపూర్ 85.47, కొర్రతండా 78.10, రాణిగూడ 77.33, గండిగోపాల్‌పూర్ 91.04, ఉడుంపూర్ 85.21, మాసాయిపేట 88.44, ఇస్లాంపూర్ 84.60, కల్లెడ 83.33, నవాబుపేట 83.00, అంబారిపేట 81.39, పాండ్వాపూర్ 87.21, పెద్దబెల్లాల్ 67.36, చిన్నబెల్లాల్ 74.46, మొర్రిగూడ 79.26, కొండుకూర్ 82.28, కన్నాపూర్ 79.77, కడెంపెద్దూర్ 77.42, పెద్దూర్ 74.44, 7001, ధర్మాజిపేట 80.52, న్యూధర్మాజిపేట 77.28, నర్సాపూర్ 79.33, చిట్యాల్ 83.11, లక్ష్మీసాగర్ 82.73, మద్దిపడగ 74.82, కొత్తమద్దిపడగ 79.66, ఎలగడప 73.81, దిల్దార్‌నగర్ 83.11, లింగాపూర్ 74.43, 78.82, సారంగపూర్ 77.91, మాసాయిపేట 84.01, నచ్చన్ ఎల్లాపూర్ 82.14 శాతం నమోదైంది.


ఉట్నూర్ : ఓట్లు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, నవంబర్ 30 : మండలంలో 12705 ఓటర్లు ఉండగా ఇందులో 10333 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మండలంలోని 81.03 పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ ఎండీ జాకీర్, ఎంపీడీవోలు విజయ్ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, ఎన్నికల అధికారులు, సంద ర్శించారు. పెర్కపల్లె పోలింగ్ కేంద్రంలో 145 ఈవీఎం మొరాయించడంతో కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. మున్యాలలోని 150 పోలింగ్ బూత్‌లో ఉదయం ఈవీఎం కొద్ది సేపు మొరా యించగా, కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**పెంబిలో..**

పెంబి, నవంబర్ 30 : మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. వృద్ధులు, దివ్యాంగులను వీల్ చైర్లపై పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓటు వేయించారు. పెంబిలోని 200 బూత్‌లో ఆర గంట ఈవీఎం మొరాయించింది. గుమ్మెన, ఎంగ్లాపూర్ గ్రామంలో ఓటర్లు మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఓటింగ్‌లో పాల్గొనలేదు. జిల్లా అదనపు కలెక్టర్ గ్రామానికి వెళ్లి ప్రజలతో ఓట్లు వేయించారు. మండలంలో 10528 ఓటర్లు ఉండగా 8790 మంది ఓటు వేశారు. 83.49 శాతం పోలింగ్ నమోదైంది. మహిళలు 5148 మంది, పురుషులు 5380 మంది ఉన్నారు.

**ఇంద్రవెల్లిలో..**

ఇంద్రవెల్లి, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. మండలంలోని 42 కేంద్రాల్లో ఎన్నికల అధికారులు ఉదయం 7 గంటలకే పోలింగ్‌ను ప్రారంభించారు. ప్రజలు ఉదయం 7గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు. మండలంలోని హర్కాపూర్‌ఆంధ్‌గూడ, ఈశ్వర్‌నగర్ పోలింగ్‌కేంద్రాల్లో ఈవీఎంలు గంట సేపు మొరాయించడంతో వాటిని మార్చి వేరే ఈవీ ఎంలను ఏర్పాటు చేశారు. మండలంలోని 42పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహించారు.


పెంబి : పోలింగ్ బూత్‌కు వీల్ చెయిర్‌పై వృద్ధురాలును తీసుకెళ్తున్న సిబ్బంది


ఇంద్రవెల్లి : పోలింగ్ కేంద్రంలో ఓటరు చిట్టీ తీసుకుంటున్న ఓటర్లు


ఉట్నూర్‌రూరల్ : గోండ్‌గూడ(జే) లో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు


ఇంద్రవెల్లి : పోలింగ్ కేంద్రాలకు బారులు తీరిన ఓటర్లు